క్లుప్తంగా

సచివాలయం ప్రారంభం



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల, కొల్లం గంగిరెడ్డిలు

పుల్లంపేట : మండలంలోని వత్తలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని శుక్రవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే మండలానికి వెళ్లకుండా సచివాలయంలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురాం, ఈఓపీఆర్డీ ప్రకాశం, ఎంపీటీసీ శ్రీవాణి, ఉప సర్పంచ్ ఎ.శంకర్ రెడ్డి, కుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏకవీరమ్మకు పూజలు

ఓబులవారిపల్లి : మండల కేంద్రంలోని జె.వడ్డిపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత ఏకవీరమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు, గ్రామస్తులు అమ్మవారికి కాయాకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రాహుకాల పూజలు

రాయచోటి టౌన్ : వీరభద్ర స్వామి ఆలయంలోని భద్రకాళి అమ్మవారికి రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ పూజలలో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులు అమ్మవారికి నిమ్మకాయలపై వత్తులు వెలిగించి హారతులు పట్టారు. భక్తులకు అర్చకులు రాహుకాల పూజల విశిష్టతను వివరించారు.

స్కిప్పింగ్‌లో విద్యార్థుల ఎంపిక

గాలివీడు : మండల కేంద్రంలోని రవిచంద్ర ఇంగ్లీషు మీడియం, గౌతమ్ స్కూల విద్యార్థులు రోప్ స్కిప్పింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం శింటో ఇమ్మాన్యేయల్, శైజు థామస్‌లు శుక్రవారం తెలియజేశారు. రవిచంద్ర పాఠశాలకు చెందిన వెంకటగోవర్ధన్ (8వ తరగతి), గౌతమ్ స్కూల్‌కు చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి (8వ తరగతి)లు ఎంపికయ్యారు. ఈనెల 28, 29, 30 తేదీలలో భీమవరంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

రక్తదానం చేయాలి

రాయచోటి టౌన్ : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి అపాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని మెగాస్టార్ చిరంజీవి సూచించినట్లు ప్రముఖ సంఘ సేవకుడు మైనుద్దీన్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్‌లో కలసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాను నేరుగా 48 సార్లు రక్తదానం చేశానని, అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా 28 వేలమందికి పైగా రక్తదానం చేశానని, సుమారు 200కు పైగా రక్తదాన శిబిరాలను నిర్వహించినందుకు ఆయన తనను అభినందించినట్లు తెలిపారు.

హోరాహోరీగా షటిల్ పోటీలు

నందలూరు(రాజంపేట) : స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ సంస్థ 25వ వార్షికోత్సవం సందర్భంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నందలూరు రైల్వే కేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం రాత్రి హోరాహోరీగా జరిగాయి. దాదాపు 22 జట్లు పోటీలలో పాల్గొన్నాయి. టోర్నమెంట్‌కు ఎల్లటూరు శ్రీనివాసరాజు, డాక్టర్ హీరేంద్ర సింగ్, న్యాయవాదులు శివ దర్శిని, ముంగి మోహన్, దుస్తుల వ్యాపారి నాగేశ్వరరావు, ఆర్థికంగా సహకరించారు. ఈ పోటీలలో కడప సీపీఎస్ ఎస్ఐ శ్రీధర్, పైలట్ పీఈకే మూర్తి, ఓఎస్ రవిశంకర్, అఖిల్, షబ్బీర్, దినేష్, సుజిత, ధర్మతేజ, ఫారుక్, అభినవ్, తేజ, సాయి తదితరులు స్కోరర్లు, న్యాయనిర్ణేతలుగా, వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

పాఠశాలకు కంప్యూటర్లు, ఫ్యాన్లు వితరణ

గాలివీడు : పాఠశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మున్వర్ బాషా కోరిక మేరకు ఉపాధ్యాయుడు గోవింద్‌రెడ్డి కంప్యూటర్లు, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఫ్యాన్లను శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబులను, 10వ తరగతి విద్యార్థులకు మైనార్టీ సంక్షేమ సంస్థ సరఫరా చేసిన ఉర్దూ మెటిరీయల్‌ను, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఆయన అందించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చిన్నమండెం : మండల పరిధిలోని కేశాపురం రెడ్డివారిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పర్యటించనున్నట్లు జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డివారిపల్లె క్రాస్ వద్ద జరిగే వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దేశ ప్రతిష్టను, సమున్నత కీర్తిని పెంపొందిద్దాం

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండావిష్కరణలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



రాయచోటి టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి



సిద్దవటం: ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో..



సంబేపల్లెలో గణతంత్ర వేడుకల్లో నాయకులు



పెనగలూరులో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్



రాయచోటి అర్బన్: జాతీయ గీతాలాపనలో ఎమ్మెల్యే, కౌన్సిలర్లు, నాయకులు



రాజంపేట టౌన్: జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి తదితరులు



రైల్వేకోడూరులో జెండాకు గౌరవ వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లె: ఉర్దూ ఉన్నత పాఠశాలలో..



చిట్వేలి: మదరసాలో జెండా ఆవిష్కరణ



ఒంటిమిట్ట: రెవెన్యూ కార్యాలయంలో..



ఓబులవారిపల్లె: జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్ జయపాల్ రెడ్డి

రాయచోటి అర్బన్ : రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం అనంతరం జనవరి 26న మన దేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. అనేక మతాలు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా మారిన భారతదేశ ప్రతిష్టను, సమున్నత కీర్తిని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నూతన అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్‌రహిమాన్, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు అల్తాఫ్, గౌస్‌ఖాన్, విజయ భాస్కర్, నవరంగ్ నిస్సార్, జాఫర్ అలీఖాన్, అయ్యవారురెడ్డి, షబ్బీర్, శ్యామ్‌కుమార్, ఇర్ఫాన్, ఫయాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ రాజ్యం

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పేదలకు పెద్దఎత్తున సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తెలిపారు. పట్టణంలోని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆకేపాటి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీనియర్ నాయకులు ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి, పోలా వెంకటరమణారెడ్డి, చొప్పా ఎల్లారెడ్డి, జెనుగు కృష్ణారావుయాదవ్, ఎస్.ఈశ్వరయ్య, యోగీశ్వర్‌రెడ్డి, వడ్డే రమణ, జి.గుల్జార్‌బాషా, డీలర్ సుబ్బరామిరెడ్డి, కూండ్ల రమణారెడ్డి, మిర్యాల సురేఖ, రాముయాదవ్, పోలి మురళీరెడ్డి, పాపినేని విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని పాత ఈద్గా మైదానంలో శుక్రవారం జమీయతుల్ ఉలమా – ఏ – హింద్ రాజంపేట శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎస్.జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

సిద్దవటం : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దవటం మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా సిద్దవటం కోర్టు జడ్జి శ్రీనివాస కల్యాణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ దీపం లక్ష్మీదేవి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఫులిరామ్‌సింగ్, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పెద్ద ఓబన్న, బెటాలియన్‌లో కమాండెంట్ శ్రీనివాసరావు, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ కళావతి, సిద్దవటం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగరాణి, పెద్దపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తుర్రా చిన్నక్క, ఉప ఖజానా కార్యాలయంలో ఎస్టీఓ క్రిష్ణమూర్తి, మరికొన్ని శాఖ అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ స్కూల్‌లలో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద 75వ గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే) సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. శుక్రవారం ఉదయం రాయచోటి పట్టణంలోని అన్ని ప్రధాన కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో డీటీ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు ఆవరణంలో జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జడ్జిలు ప్రసన్న, మహమ్మద్ ఇస్రాత్ ఫాతిమా, కె.శారద, ఇతరా న్యాయవాదులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, అర్బన్ పోలీస్ స్టేషన్‌లో అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి, రాయచోటి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రూరల్ సీఐ తులశీరాం, పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్లై, చెన్నముక్కపల్లె గ్రామ సచివాలయ ఆవరణంలో సర్పంచ్ మమత, ఏపీఐఐసీ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసుల రెడ్డి జెండాను ఎగరవేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొని జెండాను ఎగరవేశారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. మండల కేంద్రంలోని సచివాలయంలో సర్పంచ్ జయపాల్ రెడ్డి మంగంపేట సచివాలయంలో సర్పంచ్ మినుగు సుధాకర్, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఆర్‌సీసీయూ మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డిలు జెండాను ఎగురవేసి జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్వేలి మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వసతి గృహాలలో ఆయా శాఖాధిపతులు జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. స్థానిక జామియా మసీదు ప్రాంగణంలోని బాలికల అరబిక్ మదరసాలో జామియా మసీదు అధ్యక్షుడు గాడి ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి కె.లత, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ అబ్దుల్ జహీర్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అవసాని రామచంద్రయ్య, రైల్వే రిటైర్డ్ ఏఓ సాంబశివలు జెండా వందనం నిర్వహించారు. అలానే ఏఐటీఎస్‌లో కళాశాల చైర్మన్ డా.రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివ్య జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీరాములునాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌బాబుతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోను, గ్రామ సచివాలయాలు, బ్యాంకులలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో గురువారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంబేపల్లె, ఎంపీడీఓ కార్యాలయం ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు మహేశ్వరీభాయ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామక్రిష్ణ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు వివిధ కార్యాలయాలలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్రకార్యదర్శి చిదంబరంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేశారు.

దేశ నాయకుల సేవలు చిరస్మరణీయం

లక్కిరెడ్డిపల్లె : దేశ నాయకుల సేవలు చిరస్మరణీయమని, త్యాగమూర్తుల సేవలను నేటి విద్యార్థులు, యువత గుర్తుంచుకోవాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్యలు పేర్కొన్నారు. మండలంలోని జెడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట, ఉర్దూ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అలానే మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలల్లోను, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి వందనం చేశారు.

పెనగలూరులో..

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని గురించి వివరించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సౌందర్య, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, ఎంపీడీఓ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండాను ఎగురవేశారు. పెనగలూరు, నల్లపరెడ్డిపల్లి, చక్రంపేట, నాయుడువారిపల్లి, కొండూరు, ఎస్ఆర్‌పురం హైస్కూల్‌లలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు వివరించారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట గ్రామంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మాధవీ లత చేత జాతీయ జెండా ఎగుర వేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రెడ్డయ్య, స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్‌రావు, ఇంకా మిగతా ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా కార్యాలయాలకు సంబంధించిన ముఖ్య అధికారుల చేత జెండా ఆవిష్కరణ జరిగి, జాతీయ గీతాలాపన చేశారు.

రాజంపేట సబ్ కలెక్టరేట్‌లో..

రాజంపేట : రాజంపేట సబ్ కలెక్టరేట్‌లో శుక్రవారం రిపబ్లిక్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పరేడ్ మైదానంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఆర్డీఓ రామకృష్ణారెడ్డి ఎగురవేశారు. ఎన్‌సీసీ, పోలీసులకు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. అనంతరం రెవెన్యూ డివిజన్‌లో శాఖరంగా ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేసి, గౌరవించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుబ్రమణ్యంరెడ్డి, శ్రీధర్‌తోపాటు వివిధ మండలాల తహసీల్దారు, అధికారులు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వీరబల్లెలో..

వీరబల్లె (రాయచోటి టౌన్) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ వేడుకలలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి జెండాను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు.

రైల్వేకోడూరులో..

రైల్వేకోడూరు అర్బన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. వక్తలు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలల్లో దేశభక్తి పాటల పోటీలు, నృత్య పోటీలు పెట్టారు. తహసీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్, టాస్క్‌ఫోర్స్ కార్యాలయం, ఎక్సైజ్, వ్యవసాయ, విద్యాశాఖ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రంథాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువల గురించి విద్యార్థులకు తెలియజేశారు. స్వాతంత్య్ర సమరయోధులను ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఆవిష్కృతమైందన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సుధాకర్‌రాజు, వైఎస్ అన్వర్‌బాషా, జెడ్పీటీసీ రత్నమ్మ, రాజేశ్వరి, తహసీల్దారు రామ్మోహన్, ఎంపీడీఓ జాషువా, ఎంఈవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు..

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశపాలన కోసం రాజ్యాంగం అవసరమైందన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలను తిరిగి వాటి రాజ్యాంగాలను గ్రహించి భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించారని తెలిపారు.



నందలూరులో గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ మేడా



వీరబల్లెలో జెండా వందనంలో ఎంపీపీ గాలివీటి

గాలివీడు : మండలంలోని 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దైవాదీనం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట శివకుమార్, పలు ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ సచివాలయంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ప్రభుత్వ ఉద్యోగులు గణతంత్ర వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు.

రామాపురంలో..

రామాపురం : వాడవాడలా 75వ గణతంతృ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలలో, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అరవింద్ కిషోర్, ఎంపీడీఓ హైదర్‌వలి, ఉపాధి ఏపీఓ సురేంద్రనాథరెడ్డి, వ్యవసాయం ఏఓ నాగమణి, ఎమ్మార్సీలో ఎంఈఓలు రామకృష్ణుడు, జయచంద్రలు, పోలీస్‌స్టేషన్‌లో బీఎల్ ప్రసాద్‌రెడ్డి, ఏపీ మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్, కస్తూర్బా పాఠశాలలో పుష్పలత, ఎస్సీ బాలికల వసతి గృహంలో వార్డును అనుపమ, ఏపీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వరప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు గణతంతృ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల ప్రదర్శనలకు తిలకించడం కార్యక్రమాలు నిర్వహించారు.



రాజంపేట: జెండాను ఎగురవేస్తున్న ఆర్డీఓ

సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నందలూరు(రాజంపేట) : ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం క్రింద గురువారం అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. శుక్రవారం విద్యార్థులు క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలను, రాళ్లను తొలగించి శుభ్రపరిచారు. ఏడురోజులపాటు జరిగే ఈ క్యాంపులో ఏడు విభిన్న సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా స్వచ్ఛ భారత్, మొక్కలు నాటడం, మెడికల్ క్యాంప్ లాంటి అనేక అవగాహన కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు వివిధ క్రీడలు, వకృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు శివకోటి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, కృష్ణుడు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



పెనగలూరులో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

నేటి మొక్కలే రేపటి వృక్షాలు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : నేటి మొక్కలే రేపటి వృక్షాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సీ తెలిపారు. మోడల్ స్కూల్ ఎన్ఎస్ఎస్ యూనిట్–2 స్పెషల్ క్యాంపులో ఆమె పాల్గొని విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మీమీ ఇంటి వద్ద లేదా ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెంచితే కాలుష్య నివారణకు తోడ్పడినవారవుతారని ఆమె తెలియజేశారు. పెనగలూరు బాయ్స్ హాస్టల్‌లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి గౌస్ మొహిద్దీన్, ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్‌లకు ధారాదత్తం

రాయచోటి అర్బన్ : వ్యవసాయ, కార్మిక, రవాణా, ఖనిజంతోపాటు దేశ సంపదన్నంతా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబానీ, అదానీలతో పాటు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు పీఎల్ నరసింహులు, పి.శ్రీనివాసులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ స్థానిక సాయి థియేటర్ వద్ద నుంచి బస్టాండు, నేతాజీ సర్కిల్, శివాలయం సర్కిల్‌ల మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు కార్మిక, కర్షకులకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేస్తోందన్నారు. దేశ సంపదను కార్పొరేట్‌లకు ధారాదత్తం చేస్తోందని, అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను సైతం అడ్డగోలుగా మారుస్తోందంటూ విమర్శించారు. ఇదేమని ప్రశ్నించి వారిపై వేధింపులకు పాల్పడుతూ కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రామాంజులు, ఏఐటీయూసీ సాంబశివ, రైతుసంఘం వంగిమళ్ల రంగారెడ్డి, గిరిజన సమాఖ్య నేత విశ్వనాథ నాయక్, మున్సిపల్ వర్కర్స్, హమాలీ, భవననిర్మాణ కార్మికుల సంఘం నేతలు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే మేడా పుట్టినరోజు వేడుకలు



ఒంటిమిట్ట: బహుమతిని అందజేస్తున్న నాయకులు



రాజంపేట: మేడా భవన్‌లో వేడుకల్లో కార్యకర్తలు

సిద్దవటం : మండలంలోని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం సిద్దవటం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ఏకుల రాజేశ్వరి రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, కె.వి. సుబ్బయ్య, శివయ్య, సయ్యద్ నూర్, ఎం.వి. సుబ్బారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

మేడా భవన్‌లో..

రాజంపేట : ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మేడా పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని కేక్‌లను కట్ చేసి పంచారు. కార్యక్రమంలో కృష్ణారావుయాదవ్, వడ్డె రమణ, మందరం గంగిరెడ్డి, కౌన్సిలర్ కూండ్ల రమణారెడ్డి, రాముయాదవ్, ఎం.వెంకటసుబ్బయ్య, మురళీచారి, ఉమామహేశ్వరరెడ్డి, వడ్డె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : మండల పరిధిలోని సాలాబాద్ గ్రామంలో శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు ఘనం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలాబాద్ గ్రామంలో ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో ఎమ్మెల్యే మేడా పుట్టిన రోజును పురస్కరించుకుని ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, లంకా రామిరెడ్డిలు కేక్ కట్ చేశారు. అనంతరం విజేతగా నిలిచిన సిద్దవటం జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన సాలాబాద్ జట్టుకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, శేషారెడ్డి, గంగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.